


# లైటు

నిష్టల వెంకటరావు

"అయితె మాయా రేపిస్తాను, ఇయాల్టికి ఒగ్గి" అన్నాడు అప్పారావు.

"అవల్ రైట్" ఒప్పుకున్నాడు వెంకటసామి కథలో పులి, ఆవు తన దూడకి పాలిచ్చి తిరిగి వస్తానంటె బెయిల్ మీద వదిలినట్టు.

మర్నాడు, అదే సంధ్య వెలుగులో అప్పారావు పాల బరువుతో పరధ్యాన్నంగా వస్తున్నాడు. కిలీ కొట్టు దగ్గిరకి తాత్కాలికంగా బీటు మార్చిన వెంకటసామి దూరం నుంచి అప్పారావు వస్తుండడం కనిపెట్టి, దగ్గిరకి రాగానే గభీమనివెళ్ళి హేండిల్ బార్ సెంటర్ మీద చెయ్యేసి "ఏదిరా లైటూ?" అని ఏలాటి దబాయించేదంటే ఇవాల్టి మామూలు, నిన్నటి బాపతు అసలు వడ్డీ జోడించి ఇమ్మన్నట్టు.

"అయ్యో మాయా! పాల్డబ్బులు ఇయాల ఇస్తారని నిన్న సెప్పావేదు యాదస్తునేక! దానికేటుంది? నిన్నటిది ఇయాల్టిది రేపిచ్చినా?" అన్నాడు ధైర్యంగా, పూచీగా.

"ఏట్రా శిశువా నాకాడ నీయమకాలు? గురమ్మ కొడుకు వాని బెయిలు మీద నిన్ను ఒగ్గితె ఇయాల అరువెడతావా? వో యూజా" అన్నాడు లైటు తగిలిచ్చే చోట ఖాళీగావున్న సైకిలు ఇనపముక్క పిండుతూన్నట్టు పట్టుకుని.

"అదేటి మాయా, నన్నమ్మనా! గురమ్మ తొల్సూరు బిడ్డణ్ణి కాదా? రేపు ఇచ్చినా... ఇయాలే పన్ను, రేపు గేరంటి."

"అరువు నాకొడకా యెల్లు, యెల్లి మూడ్రోజుల పీజు రెండ్రోజుల పినాలిటీ రేపు ఇయ్యక పోనావా నూస్కో నిన్ను నీ సైకిల్ని నీ పాలని లాకప్ సేస్తను!"

బతుకు పోలీసు జీవుడా అనుకొని అప్పారావు అర్జంటుగా సాగించేడు సైకిలు యాత్ర. యమా ఐడియా తట్టినందుకు తనకుతనే సంబర పడ్డాడు— ఓ పాలవాడుక పోస్టుమేన్ తన సైకిలుకి కొత్త డైనమో నిన్ననే కొన్నాడు. అతని పాత కిరసనాయిలు సైకిలు దీపం నంగోరు రేటుకి కొన్నాడు.

మర్నాడు పగలల్లా ఆ కిరసిన్ లైటు శుభ్రంగా కీన్ చేసి కిరసనూని పోసి వత్తి కత్తిరించి ట్రిమ్‌గా, వెలగ పండులా వెరిగేటట్టు చేసేడు. సాయంత్రం లైటు బ్రూ విప్పి మరి కాస్త కిరసనూని నిండుగా నింపి, బ్రూ బిగించి, అగ్గిపుల్ల అంటించేడు ఇంకా పగటి వెలుగు వున్నా సరే—

ఆ కాల తూన్న దీపంతో పల్లెటూరు వెళ్ళి పనంతా అయ్యేక తిరిగి టౌన్‌లోకి వస్తున్నాడు. వెంకటసామి బీటు ఇంకా అర ఫర్లాంగు దూరం వుండనే సరికి లైటు రెండు గంటలాయి కాల్తూంది. రెండు రోజులు అరువు పెట్టేక ఈ రోజు లైటు చూపించినా పోలీసు మామ పాత బాకీ పైసలు చెయ్యేవిదీ వదలడని, మామూలు ఇచ్చేస్తే లైటు లేకపోయినా ఫరవాలేదని, అంతే కాక అదనంగా కిరసనాయిలు సేవ్ అవుతూందని— అర్సేసేడు.

కిల్లీకొట్టు హైడ్ అవుట్ లోంచి, అప్పారావు దగ్గిరారాగానే, వెంకటసామి గబుక్కున గెంతి పైకొచ్చి వెలగని దీపంచూసి మరింత కోపంగా అప్పారావుని ఆపి సైకిలు ముక్కు మీద కూర్చున్న దీపం మీద చెయ్యేసి "ఏదిరా లైటు?" అనడం ఏమిటి, అరిచెయ్యి కాలిపోవడం ఏమిటి, బొబ్బలు ఎక్కిన చేతిని బాధభరించ లేక రెండు తొడలమధ్య నొక్కడంఏమిటి, ఒకటే కుప్పిగంతలు, ఒకటే ఏకపాత్రాభినయం —"వోరికేడి కొడకా— వోలిగురమ్మా— ఈడు నీ కొడుకు కాదే - నా కొడుకే" అంటూ ...

త్వరలో

నళిని

చిట్టారెడ్డి సీరియల్